


నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

మంగళవారం 14-1-2025 పేజీలు 4

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


### ఆర్టీసీ కాంప్లెక్స్‌లో

## ఆర్ఎం అప్పలనాయుడు తనిఖీలు

**ఎమ్మార్పీ కంటే ఎక్కువగా ధరలకు అమ్మే వారిపై చర్యలు - 300 ప్రత్యేక బస్సులతో సంక్రాంతి రద్దీ క్లియర్**



**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్**

పండుగల సీజన్‌ను అనుకూలంగా మలచుకుని ప్రయాణీకుల నుంచి అడ్డగోలుగా దోచుకుంటున్న వ్యాపారులపై ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు కొరఢా ఝుళిపించారు. సోమవారం ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలతో నిత్యం రాకపోకలు సాగించే విశాఖ ద్వారకా బస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాల్స్‌లో ఎమ్మార్పీ రేట్లు తప్పనిసరిగా పెట్టాలని సూచించారు. ప్రతీ వస్తువులపై ఎమ్మార్పీ రేట్లు వుండాలని, తూనికలు కొలతలు శాఖ నిర్ధారించిన విధంగా సరైన తూకాలతో పాటు నాణ్యత నిర్వహించాలని దుకాణాదారులకు సూచించారు. దుకాణాల వద్ద ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ అండ్ డిపో మేనేజర్ పీబీఎంకే రాజు, విశాఖపట్నం డిపో మేనేజర్ గంగాధర్ సూపర్వైజర్ ఎంవి రావు ఆయన వెంట పాల్గొన్నారు. ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు ఉత్తరాంధ్రలోని అన్ని రూట్లలో బస్సులను ప్రత్యేకంగా నడిపారు. ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాళ్ళ సౌకర్యార్థం సుమారు 300 బస్సుల వరకు స్పెషల్ బస్సులు నడిపారు. ప్రధానంగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, పలాస, టెక్కలి రూట్లలో ప్రత్యేక బస్సులను ప్రవేశపెట్టి ప్రయాణికులకు సంక్రాంతి భోగి ట్రాఫిక్ రద్దీని క్లియర్ చేశారు.

### విశాఖ భోగి సంబరాల్లో

## సుప్రీం కోర్టు జడ్జీలు



**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్**



సంక్రాంతి వేడుకల్లో భాగంగా సోమవారం విశాఖ బీచ్ లో నిర్వహించిన భోగి వేడుకల్లో సుప్రీం కోర్టు జడ్జిలు పాల్గొని సందడి చేశారు. భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాతో పాటు 25మంది సుప్రీం న్యాయమూర్తులు, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ ఈ నెల 12న అల్లూరి జిల్లా అరకులోయ సందర్శనకు విచ్చేశారు. వీరి పర్యటనలో భాగంగా విశాఖలో సోమవారం భోగి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని సరదాగా గడిపారు.

### ఉత్తరాంధ్రలో ఘనంగా

## సంక్రాంతి సంబరాలు ప్రారంభం

**సింహగిరిపై భోగి వేడుకలు**



2 లో

### దక్షిణంలో అంగరంగ వైభవంగా

## భోగి వేడుకలు

**భోగి వేడుకల్లో పాల్గొన్న సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ -భోగి మంట చుట్టూ యువకులతో కలసి డ్యాన్స్ చేసిన ఎమ్మెల్యే**



**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్**

దక్షిణ నియోజకవర్గం జగదాంబ జంక్షన్ వద్ద సోమవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు నిర్వహించారు. భోగి మంట వేసి వేడుక ప్రారంబించారు. తెల్లవారు జామున 5 గంటలకు చేరుకున్న కూటమి శ్రేణులు ఆనందోత్సవాలతో ,కేరింతలు , డాన్సులు వేస్తూ భోగి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ భోగి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా తప్పుడు గుళ్ళు నిలిచాయి. వేడుకలో మహిళలు, యువతీ ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో జగదాంబ జంక్షన్‌లో ప్రత్యేక పండుగ శోభ నెలకొంది. యువత చేస్తున్న చిందులకు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీ శ్రేణులతో కలసి భోగి చుట్టూ తిరుగుతూ డ్యాన్స్ చేశారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాటు టిడిపి ఇన్చార్జ్ సీతంరాజు సుధాకర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం జనసేన పార్టీ నగర కార్యాలయంలో జరిగిన సంక్రాంతి వేడుకలో జనసేన పార్టీ విశాఖపట్నం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన పార్టీ శ్రేణులతో పాల్గొన్నారు ఈ సందర్భంగా భోగివేడుకలో పాల్గొని ,అందరికీ భోగి ,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



## ఊరూరా.. ఇంటింటా భోగి మంటలు

**దూ..దూ బసవన్నల సందడి -హరిదాసుల గాన లహరి -ఆటలపోటీలతో వెల్లివిరిసిన పండగ శోభ**

**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్**

ఎప్పుడు ఎక్కడ ఉన్నా సంక్రాంతిని మాత్రం పుట్టిన ఊరిలో జరుపు కోవాలనేది ప్రతి ఒక్కరి ఆశ. అలా సొంతూరికి వచ్చిన వారితో పల్లెలు, పట్నాలు కళ కళ లాడుతున్నాయి. పండగ వాతా వరణాన్ని సంతరించు కున్నాయి. సంక్రాంతి సంబరాలు ఆనందో త్సాహాలు మధ్య శుభారంభ మయ్యాయి. చలిలో చిమ్మ చీకట్లను చీల్చుతూ వెలుగు రేఖలు నింపే భోగిమంట చుట్టూ చేరి వెచ్చదనాన్ని ఆస్వాదిం చేందుకు తెల్లవారు జామునే భోగి మంటలు వేశారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ఉత్సా హంగా జరుపుకున్నారు. మహిళలు ఇంటి ముందు రంగరంగుల ముగ్గులను తీర్చి దిద్దారు. చిన్నారులు పతంగులు ఎగరువేస్తూ సందడిగా గడిపారు. హరిదాసులు కీర్తనలు, గంగి రెద్దుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలాచాయి. సంక్రాంతి సంబరాలతో సందడిగా మారింది. రంగవల్లులు, హరిదాసులు, గంగిరెద్దులు, భోగిమంటలు, పిండి వంటలు, బంధుమిత్రుల సందడితో నగరమంతా కళకళలాడింది. అర్ధరాత్రి నుంచే భోగి మంటలు అంబరాన్నంటాయి. ప్రతి చోట యువకులు బృందాలుగా ఏర్పడి కూడళ్లలో మంటలు వేశారు. మరోవైపు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కలిసి పిండివంటలు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. సోమవారం నుంచి పండుగలో ప్రధాన ఘట్టం మొదలైంది. ఇంటిల్లపాది నూతన వస్త్రాలతో సందడి చేశారు. వివిధ రకాల ఆటల పోటీలతో పండగ శోభ వెల్లివిరిసింది. సాయంత్రం భోగి కల్యాణాలు గోదాదేవి కల్యాణం నేత్రపర్వంగా జరిగాయి. పెద్దలు, చిన్నారులు తలపై భోగిపళ్లు వేసి నిండూ, నూరేళ్లూ చిరవజీవులుగా ఉండాలని ఆశీర్వదించారు. భజన బృందాలు మేలు కొలుపు నిర్వహించారు. మకర సంక్రాంతిని పురస్కరించుకొని మంగళవారం ఉదయం నుంచి పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా నగరంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ



అలరించనున్నాయి. పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరు తమ శక్తి మేర పండగను ఘనంగా చేసుకున్నారు.

### మకర సంక్రాంతి.. ఇంటింటా కాంతి..

ఈ పండుగను ఉత్తరాయన పుణ్య కాలంగా చెప్పుకుంటారు. పురాణ గాధ ప్రకారం బలి చక్రవర్తికి విష్ణుమూర్తి ఒక రోజు భూగోళాన్ని పరిపాలించడానికి నిర్దేశించిన కాలం మకర సంక్రాంతి. కూష్మాండం దానం ఇచ్చిన వారికి భూగోళాన్ని దానం చేసినంత ఫలితం అందుతుందని భక్తుల నమ్మకం. ధనుర్మాసం అంతా వారి నామ స్మరణతో హరిదాసులు ఇంటింటికీ తిరిగి వారిచ్చే ధాన్యం, వస్త్రాలు తీసుకునేందుకు చేసే దీక్షా విరమణ సంక్రాంతి రోజు జరుగుతుంది.



### నిమ్మాడలో గ్రామస్థులతో

## ముచ్చటించిన మంత్రి



**కోటబొమ్మాళి, జనవరి 13, మేజర్‌న్యూస్**

సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం నిమ్మాడలో గ్రామస్థులతో ముచ్చటించారు. సొంతూళ్లో సంక్రాంతి వేడుకలను జరుపుకుంటున్నారు. భోగి పండగ వేళ కింజరాపు కుటుంబం అంతా ఒకే చోట చేరి ఆనందాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. సిరి సంపదలతో రాష్ట్రం తుల తూగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. అనంతరం తనను కలిసిన గ్రామస్థులతో ముచ్చటించి, వారి సమస్యలను సావధానంగా విని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పండుగ వేళ సకల శుభాలూ కలగాలని, కూటమి ప్రభుత్వం వ్యవసాయదారులకు అండగా ఉండేందుకు నిరంతరం పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో రైతుల అభ్యున్నతికి తమ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాగ ద్వేషాలకు అతీతంగా గ్రామాలలో ఈ పెద్ద పండుగ చేసుకోవాలని, పల్లెల వృద్ధే దేశాభివృద్ధి అని అన్నారు. ఆయన వెంట కింజరాపు హరి వరప్రసాద్, గ్రామస్థులు ఉన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు

**నియోజకవర్గ ప్రజలతో కలిసి పండగ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది : హోం మంత్రి వంగలపూడి అనిత**



**నక్కపల్లి, జనవరి 13, మేజర్‌న్యూస్**

మండలం సారిపల్లిపాలెం హోం మంత్రి స్వగృహం వద్ద మంత్రి అనిత ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. భోగి మంటలు, గంగిరెద్దు ఆటలు, హరిదాసు పాటలు, రంగువల్లులు, మిగతా 2లో

## భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు దగ్ధం

**అరకులోయ, జనవరి 13, మేజర్ న్యూస్:**

అరకులోయ మండలంలోని విద్యుత్ వినియోగదారులు, గిరిజనులు, సిపిఎం పార్టీ నాయకులు భోగిమంటల్లో విద్యుత్ బిల్లులను సోమవారం తెల్లవారుజామున దహనం చేశారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ బిల్లులు పెంచడం పట్ల అన్ని గిరిజన గ్రామాల్లోనూ భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. శరభగుడ గ్రామంలో ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, యండపల్లివలసలో సిపిఎం రాష్ట్ర నాయకుడు కిల్లో సురేంద్ర, అరకులోయలోని సి కాలనీలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పాచిపెంట. చిన్నస్వామి, బొండం, బస్కిమాదల, గన్నెల, ఇరిగాయి తదితర పంచాయతీలలో సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు, సర్పంచులు, గిరిజన సంఘం నాయకులు భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు కాలుస్తూ నిరసన తెలిపారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ



సందర్భంగా సిపిఎం, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కిల్లో సురేంద్ర, పొద్దు బాలదేవ్, కిండంగి రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ చార్జీలను పెంచి పేదల నడ్డివిరుస్తుందని విమర్శించారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించకపోయినా, మిగతా 2లో

## త్రిమతాల సంగమం సంగమేశ్వరుని ఆలయం

**నేటి నుంచి మూడు రోజులపాటు సంగమేశ్వర జాతర -లక్షల్లో పాల్గొనున్న యాత్రికులు -నిర్వహణ ఏర్పాట్లు పూర్తి చేసిన కమిటీ సభ్యులు**

**ఆమదాలవలస రూరల్, జనవరి 13, మేజర్ న్యూస్**

ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస గ్రామం సమీపంలో సంగమేశ్వర ఆలయం వద్ద నేటి నుంచి మూడు రోజులపాటు జాతర నిర్వహించనున్నారు. పండగ సందర్భంగా సంక్రాంతి, కనుమ, ముక్కనుమతో కలిపి మూడు రోజులు పాటు ప్రతి ఏడాది ఇక్కడ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ఈ ఏడాది కూడా జాతరను నిర్వహించేందుకు నిర్వహణ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే యాత్రికులకు ఎటువంటి అంతరాయం కలగకుండా పార్కింగ్, ఇతర సదుపాయాలను కల్పిస్తున్నారు. ఈ జాతరకు ఆమదాలవలస నియోజకవర్గం నుంచి, శ్రీకాకుళం జిల్లా నుంచి, ఇతర జిల్లాల నుంచి, పక్క ఒడిశా రాష్ట్రం మిగతా 2లో



## ఉత్తరాంధ్రలో ఘనంగా..

విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్

ఉత్తరాంధ్ర జిల్లాల్లో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో భాగంగా తొలి రోజు భోగి పండుగతో వేడుకలను ఊరువాడ సందడిగా జరుపుకున్నారు. పల్లెలు, పట్నాలు అన్న తేడా లేకుండా సోమవారం ప్రజలు వేకువ జామునే నిద్రలేచి భోగి మంటలు వేసుకున్నారు. విశాఖలో అయితే ప్రతీ వీధికి నాలుగైదు చోట్ల ఈ భోగి మంటలు కనిపించాయి. ప్రధానంగా సింహాచలంలోని సింహగిరిపై ఘనంగా భోగి సంబరాలు చేసుకున్నారు. భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ఆలయ ఈవో త్రినాధరావు ప్రారంభించారు. ఆలయ రాజగోపురం ఎదురుగా ఉన్న మాడ వీధిలో భోగి మంటలు వేశారు. గ్రామీణ వాతావరణాన్ని తలపిస్తూ, ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భోగి సందర్భంగా స్వామివారిని రైతులు సింహాద్రి అప్పన్నకు కొత్త పంటను సమర్పించారు. అలాగే విశాఖ జగదాంబ జంక్షన్‌లో, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భోగి మంటలు వేశారు. తప్పిడి గుళ్లు, కోలాటాలతో భోగి వేడుకలు సందడిగా జరిగాయి. విశాఖ బీచ్ రోడ్ వైఎంసీఏ ఎదురుగా భోగి మంటలు వేసుకున్నారు. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో భోగి వేడుకలు జరిగాయి."లక్ష" ఆవు పిడకలతో భోగిమంట వేశారు. గోపాలపట్నంలో ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో భోగి పండుగ ఘనంగా జరిగింది.

## త్రిమతాల సంగమం సంగమేశ్వరుని ఆలయం..

(మొదటి పేజీ తరువాయి)

నుంచి కూడా లక్షలాది జనం హాజరుకానున్నారని అంచనాలు వేస్తున్నారు. పూర్వీకుల కాలం నుంచి వస్తున్న ఈ జాతరలో యాత్రికులు పాల్గొని ఆనందంగా గడుపుతారు. దేశాల నుంచి, ఇతర జిల్లాల నుంచి వచ్చిన వలస కూలీలు, ఉద్యోగులు, స్నేహితులు, బంధువులు అంతా కలిసి ఈ యాత్రలో పాల్గొంటారు. సంగ మేశ్వర జాతర అనేది రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచింది. అటువంటి జాతర ఆమదాలవలస పట్టణానికి సమీపంలోనే జరుగుతుంది. దీంతో సంగమేశ్వర జాతరతోనే పండగ వాతావరణం మొదలుకానుంది. ఈ జాతర నిర్వహించేందుకు పూర్వీకుల కాలం నుంచి సంగమేశ్వర స్వామి చరిత్ర కదలుగా చెప్పుకుంటారు. కొండపై ఉన్న సంగమేశ్వర ఆలయం వద్ద హిందూ, జైన, బౌద్ధ మతాలకు చెందిన విగ్రహాలు ఉండటం ఆ క్షేత్ర విశేషం. ఈకొండను సంగమయ్య కొండ అని, గోపకొండ అని కూడా పిలుస్తారు. ఈ కొండ, ఆలయం జైన, బౌద్ధ, హిందూ మతాలకు కేంద్రస్థానమై ఉన్నాయి. అతి ప్రాచీనమైన సంగమయ్య కొండ గురించి చిత్రి విచిత్ర కథలు వాడుకలో ఉన్నాయి. ఈ కొండ చరిత్ర 12వ శతాబ్దానిదని 1982లో సర్వే చేసిన పురవాస్తు శాఖ ప్రతినిధి జవహర్‌లాల్ పేర్కొన్నారు. జైన మతస్తులు తరువాత బౌద్ధ మతస్తులు ఆ తరువాత శైవ మతస్తులు ఈ కొండను ఆశ్రయించి తమ మతా లను మరింత ప్రభావితం చేశారని చరిత్ర కారులు చెబుతుంటారు. సంగమేశ్వర కొండ దిగువన గొల్లభామగా పిలువబడే స్త్రీ దేవతా విగ్రహం ఉంటుంది. 164 మెట్లు ఎక్కి పైకి వెళితే కొండ నట్టినడుమ భాగంలో 25 అడుగుల లోపలికి ఒక గుహ ఉంది. ఈ గుహలో ఆరు అడుగుల ఎత్తున్న పురుషాకృతి కలిగిన విగ్రహం, దానిముందు ఒక శివలింగం, నంది, దుర్గాదేవి, విఘ్నేశ్వర విగ్రహాలు ఉన్నాయి. ఇవికాక ఆలయం మొదటిభాగంలో ప్రవేశం వద్ద నంది విగ్రహం, కుడి పక్కన బౌద్ధ విగ్రహం, ఎడమవైపున పెద్ద బౌద్ధుని విగ్రహం కనిపిస్తాయి. ఈ కొండపై 151 ఏళ్ల క్రితం చిన్న దేవాలయం, 111 ఏళ్ల క్రితం మెట్ల నిర్మాణాలు జరిగాయని పెద్దలు చెబుతుంటారు. కొండ దిగువ నుండి చూసినట్లుయితే కొండ మెట్లు, దేవాలయం సర్పాకారం పోలిఉంటాయి. మహ్మదీయుల మత దురహంకారానికి ఇక్కడి విగ్రహం కూడా పాడుబడి ఉండవచ్చునని చరిత్రకారులు అనుమానిస్తున్నారు. బౌద్ధమతం వ్యాప్తి చెందిన కాలంలో ఈ కొండ బౌద్ధ బిక్షవులకు నిలయమై ఇక్కడ కూడా బౌద్ధ విగ్రహ స్థాపనకు అవకాశం ఏర్పడి ఉండవచ్చునని కూడా వేరొక కథ వాడుకలో ఉంది. ఇక్కడ ఉన్న విగ్రహం కర్నాటక రాష్ట్రంలోని శ్రావణ బెళగొలలో ఉన్న గోమండేశ్వరుడైన బాహుబలి విగ్రహాన్ని పోలి ఉంటుందని చెప్పవచ్చును. అఖండ భారతావని చరిత్ర పుటల్లో ఎన్నో వింతలు, విశేషాలు నిక్షిప్తమయి ఉన్నాయి. అటువంటిదే ఆమదాలవలసకు పట్టణ సమీపంలో ఉన్న సంగమేశ్వర ఆలయం. పూర్వ రాజుల జౌన్నత్యానికి ఒక సజీవ సాక్షిగా ఈ కొండ దర్శనమిస్తుంది.

## భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు దగ్ధం

(మొదటి పేజీ తరువాయి)

సర్దుబాటు చార్జీలు రద్దు చేయకపోయినా,ఇంటింటికి స్మార్ట్ మీటర్లు అమర్చే యోచనను వెనక్కి తీసుకోకపోయినా పోరాటం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ఆదివాసీ గిరిజన సంఘం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్,రవి, ప్రభుదాస్, స్టాలిన్ దేవ్, భరత్ దేవ్, హస్మి దేవ్, సోమేశ్ కుమార్, చైతన్య, ప్రదీప్, సుమిత్ర, దాస్, తెలగంజి సోమేశ్వరరావు, సమర్ధి బంగార్రాజు, సమర్ధి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

కోలాటాలు, సంప్రదాయ వంటకాల ప్రదర్శనతో నిర్వహించిన సంబరాలు పాయకరావుపేట నియోజకవర్గ వాసులను అలరించాయి. తొలుత భోగిమంటలతో మంత్రి అనిత వేడుకలను ప్రారంభించారు అనంతరం నిర్వహించిన గంగిరెద్దు ఆటలో సందడి చేశారు. పిల్లలపై భోగి పండ్లు వేసి ఆశీర్వదించారు. సంప్రదాయ వంటకాల ప్రదర్శనను తిలకించారు తెలుగు ప్రజలకు హోం మంత్రి వంగలపూడి అనిత భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.భోగి భోగభాగ్యాలతో పాటు జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని ఆకాంక్షించారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలతో కలిసి సంక్రాంతి పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని మంత్రి అనిత అన్నారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో 150 మంది మహిళలు పాల్గొన్నారు.పాయకరావుపేటకు చెందిన కె.పరదేశి లక్ష్మి మొదటి బహుమతి (రూ. 20,000), గొట్టివాడకు చెందిన హారిక ద్వితీయ బహుమతి (రూ.15,000), పి కొత్తపల్లికి చెందిన కె.రమణమ్మ తృతీయ బహుమతి పది వేల రూపాయల నగదు బహుమతులను మంత్రి అనిత ముగ్గుల పోటీల విజేతలకు అందజేశారు. కేరళానృత్యం, కోలాటాలు, తప్పెటగుళ్ళు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచాయి.

## జూనియర్ సైంటిస్ట్ గా సీతారామునిపేట యువకుడు

### -బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్లో ఉద్యోగానికి ఎంపిక

నెల్లిమర్ల, జనవరి 13, మేజర్ న్యూస్



నెల్లిమర్ల మండలం సీతారామునిపేట గ్రామానికి చెందిన యువకుడు అరస విల్లి కిరణ్ కుమార్ అరుదైన ఘనత సాధించారు. ముంబైలోని భారత్ అణు పరిశోధన కేంద్రం తాజాగా నిర్వహించిన ఉద్యోగ పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సదరు సంస్థలో జూనియర్ సైంటిస్ట్‌గా ఎంపిక య్యారు. తాజాగా నిర్వహిం చిన రాత పరీక్షలో ఆల్ ఇండియాలో 12వ ర్యాంక్ సాధించారు. సదరు ఉద్యోగ ఇంటర్వ్యూలో 48వ ర్యాంకు సాధించి హైదరాబాద్‌లోని న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్‌లో గ్రూపు బి గెజిటెడ్ అధికారిగా ఉద్యోగం సాధించారు. కిరణ్ కుమార్ తండ్రి అరసవల్లి రామకృష్ణ నెల్లిమర్ల మిమ్స్ వైద్య కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. తల్లి పద్మ గృహిణి. కిరణ్ కుమార్ ఒకటో తరగతి నుంచి పదోతరగతి వరకూ నెల్లి మర్ల శ్రీ ఆదిత్య పబ్లిక్ స్కూల్లో విద్యనభ్యసించారు. విశాఖపట్నం జిల్లా కొమ్మాది లోని శ్రీ చైతన్య కళాశాలలో పాలిటెక్నిక్ విద్యనభ్యసించారు. డెంకాడ మండలం లెండి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ పూర్తి చేశారు. ఆయన అణు పరీక్ష కేంద్రంలో ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### రావివలసలో సంక్రాంతి సందర్భంగా

## ముగ్గులు పోటీలు

**సంక్రాంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ముగ్గులు పోటీలు**

**గుంట్రెడ్డి సత్యనారాయణ మాస్టారు వెల్లడి**

**విజేతగా నిలిచిన వారికి బహుమతులు అందజేత**





గరుగుబిల్లి, జనవరి13, మేజర్‌న్యూస్

సంక్రాంతి సందర్భంగా పండుగ సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ముగ్గుల పోటీలను నిర్వహిం చారు. ఈమేరకు మండల పరిధిలోని రావివలస గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవ త్సరం ముగ్గుల పోటీలను నిర్వహి స్తున్నారు. ఈనేపథ్యంలో ఆయా వీధులలో ప్రతి ఇంటి ముందు మహి ళలు వేసిన ముగ్గులను గుంట్రెడ్డి సత్యనారాయణ మాస్టారు, గ్రామపంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు, ఆధ్వర్యంలో న్యాయ నిర్నేతలు పరిశీలించారు. న్యాయ నిర్ణేతలు ముగ్గులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం విజేతలను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించిన నిర్వాహకులు బహుమతులు అందజేయనున్నారు.

## విద్యుత్ భారాలు రద్దు చేయాలి

### - భోగి మంటలలో విద్యుత్ బిల్లు కాల్చిన సిపిఎం



ఆరిలోవ, జనవరి 13 (మేజర్ న్యూస్): టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ భారాలు తక్షణమే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. భోగి పురస్కరించుకొని బి.ఎస్.ఆర్ నగర్ లో భోగి మంటలు వేసి విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో టిడిపి జనసేన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కరెంటు చార్జీలు పెరిగితే బాదుడే బాదుడు అని ఉపన్యాసాలు ఇచ్చారని, స్మార్ట్ మీటర్లు పెడితే తగలబెట్టడానికి నేను ముందు ఉంటాను అనే లోకేష్ చేసిన ప్రకటనని గుర్తు చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చి 16 వేల కోట్ల రూపాయల విద్యుత్ భారాలు మోపడం సరైనది కాదన్నారు. స్మార్ట్ మీటర్ల పెట్టడం వల్ల ప్రజల మీద మరింత అధికంగా భారం పడటంతో పాటు గ్రామాలు అంధకారంలోకి నడతాయన్నారు. ఈ ఏడాదిలో సంక్రాంతి కానుకగా కరెంటు చార్జీలు పెంచడం దుర్మార్గం అన్నారు.ఈ కార్యక్రమంలో పి.నాగమణి,జి నాగరాజు, జీ లక్ష్మీనారాయణ, సిహెచ్ రాము, గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు

### చిన్నారులకు దుస్తులు పంపిణీ చేసిన గ్రీన్ ఆర్మీ



పలాస జనవరి 13 మేజర్ న్యూస్:గిరిజన గ్రామాల్లో ఎంతో ఆనందంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి ఈ సందర్భంగా స్థానిక గ్రీన్ ఆర్మీ సభ్యులు గిరిజన చిన్నారులకు సోమవారం దుస్తులను పంపిణీ చేశారు.మందస మండలం భావనాపురం పరిసర గ్రామాల్లో గల గిరిజనులకు పండ్లు,దుస్తులు, చాక్లెట్లు ను పంచి పెట్టారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్ మాట్లాడుతూ సాంప్రదాయ, సంస్కృతి కొనసాగింపుగా జరుపుతున్న సంక్రాంతి పండగ గిరిజన గ్రామాల్లో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మందస,పలాస ఎపిటిఎఫ్ నాయకులు గవ్వ భీమారావు,అంబలి కృష్ణారావు,గిరిజన నాయకుడు సవర ధర్మారావు, ఉప సర్పంచ్ సవర గౌరీ, ఉపాధ్యాయులు దాసరి శ్రీనివాసరావు,గ్రీన్ ఆర్మీ సభ్యులు కె నాగేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### - ఆరిలోవ సీఐ సిహెచ్ మల్లేశ్వరరావు

### - కోడి పందాలు దాడిలో ముగ్గురిపై కేసులు



ఆరిలోవ, జనవరి 13 (మేజర్ న్యూస్): ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు , పేకాటలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆరిలో సీఐ సిహెచ్ మల్లేశ్వరరావు అన్నారు. రెండు రోజులు క్రితం బి టి ఆర్ నగర్లో కోడి పందాలు ఆడుతున్నట్లు సమాచారం మేరకు ఆరిలోవ సీఐ ఆధ్వర్యంలో పోలీసులు రైడింగ్ నిర్వహించారు. కోడిపందాలు ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను, మూడు కోడిపుంజులను రూ.1500 ల ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. కోడి పందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని సంక్రాంతి పండగ నేపథ్యంలో ఎవరైనా కోడి పందాలు, లేదా పేకాటలాడిన జూదాలు నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నర్సీపట్నంలో ఘనంగా ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు..

### ఎన్టీఆర్ స్టేడియంలో భోగి సంబరాల్లో పాల్గొన్న స్పీకర్ అయ్యన్న.





నర్సీపట్నం జనవరి 13 మేజర్‌న్యూస్:

రాష్ట్రంలో అత్యంత ఆనందోత్సాహాల మధ్య జరిగే సంక్రాంతి పండుగను ప్రతి గ్రామంలోని పట్టణంలోనూ సంస్కృతి సంప్రదాయాలతో డూ డూ బసవన్నల గానాలహరితో రంగవల్లులు ఆటల పోటీలతో భోగిమంటలతో ప్రజలు ఆనందోత్సాహాల మధ్య భోగిపండగాను ఘనంగా నిర్వహించారు. దూర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సభ్యులందరూ సొంత గృహాలకు చేరడంతో ఆనందాలకు అవధలు లేకుండా పోయింది. నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో భోగి వేడుకలు నిర్వహించారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు ముఖ్య అతిథిగా హాజరై భోగి మంటలను ప్రారంభించారు.ఆయన గంగిరెద్దులను పట్టుకుని ఆహుతులను అలరించడమే కాకుండా, వివిధ వేషధారణ దారులతో ముచ్చటించారు. పిల్లలకు గాలిపటాలు పంపిణీ చేసి వారిలో ఆనందాన్ని నింపారు.ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ, భోగి పండగ మన సంప్రదాయాన్ని గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వాకర్స్ క్లబ్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు.తెలుగు పండగలను కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. పండగ అంటే మద్యం లేదా జూదం మాత్రమే కాకుండా, గ్రామాల్లో పండగ వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. యువత మరియు చిన్నారులకు సంక్రాంతి సంప్రదాయాలను పరిచయం చేయాలని పిలుపునిచ్చారు.తెలుగు సంప్రదాయాలను ప్రపంచానికి చాటేందుకు మన వంతు ప్రయత్నం చేయాలని సూచించారు. సంక్రాంతి పండగ సందర్భంగా జరిగే మకరజ్యోతి ఉత్సవాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని వాటిని జయప్రదం చేయాలని చెప్పారు.రాష్ట్రంలోని ప్రతి పంచాయతీలో ఉగాది పండగను నిర్వహించేందుకు ప్రత్యేక జీవో కోసం సీఎం చంద్రబాబు కు విన్నవించానని తెలిపారు. నర్సీపట్నంలో కంచిపీఠం ఏర్పాటుకు సంబంధించి పీఠాధిపతిని విన్నవించామని, అవసరమైన స్థలాన్ని అందించేందుకు సిద్ధమయ్యామని వివరించారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో పాల్గొన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ పోలీసులు సమాచారంతో ఒక రోజే నాలుగు కేసులు నమోదు



రావికమతం జనవరి 13 మేజర్ న్యూస్ : స్పెషల్ బ్రాంచ్ పోలీసులు సమాచారం మేరకు, రావికమతం కొత్తకోట రోలుగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు కేసులు నమోదు అయ్యాయి. ప్రాథమిక మండలం టీ. అర్జాపురం పంచాయతీ డోలవానిపాలెం గ్రామంలో అనుమతులు లేకుండా మద్యం అమ్ముతున్నారన్న సమాచారం మేరకు డోల కన్నారావు ఇంటి లో కొత్తకోట ఎస్సై ఎం శ్రీనివాస్ సోదా చెయ్యగా 31 మద్యం సీసాలు కనుగొన్నారు . ఈ మేరకు కేసు నమోదు చేశారు. గుమ్మలపాడు టేకు తోటలో కోడి పందాలు ఆడుతున్నారన్న సమాచారం మేరకు రావికత ఎస్సై రఘువర్మ కోడిపందాల శిబిరం పై దాడి చేయగా ఇరువురు పందెం రాయుళ్లు రెండు కోళ్ళు 850 రూపాయల నగదు తో దొరికిపోగా కేసు నమోదు చేశారు. అలాగే రోలుగుంట మండలం గుర్రంపేట గ్రామంలో కోడిపందాలు ఆడుతున్నరని సమాచారం మేరకు రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు ఆధ్వర్యంలో దాడి చేయగా పందెం రెండు కోళ్లు,520 నగదు తో ముగ్గురు పందెం రాయళ్ళు పట్టుబడ్డారు దీంతో వీరి పై కేసు నమోదు చేసారు. రోలుగుంట మండలం కొంతలం గ్రామంలో పేకాట ఆడుతున్నరన్న స్పెషల్ బ్రాంచ్ పోలీసుల సమాచారం మేరకు దాడి చేయగా పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు పట్టు బడ్డారు వీరి నుంచి 1510నగదు స్వాధీనం చేసుకొని ఎస్సై కేసు నమోదు చేసేరు.

## ఇచ్చిన హామీ ను నిలబెట్టుకున్న పలాస ఎమ్మెల్యే శిరీష

పలాస జనవరి 13 మేజర్ న్యూస్

:గడచిన సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నిలబెట్టుకున్నారు. పంచాయతీలోను,మున్సిపాలిటీ లో అయితే వార్డు లోను తెలుగుదేశం పార్టీకు అత్యధిక మెజార్టీ వస్తే ఆ పంచాయతీ,వార్డు కు లక్ష రూపాయలు చొప్పున ఇచ్చేందుకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గౌతు శిరిష ఎన్నికలో ఇచ్చిన హామీలకు గాను సోమవారం పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం 23 వ వార్డు అభివృద్ధికి ఆ వార్డు సభ్యులకు లక్ష రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు అబివృద్ది కార్యక్రమాలకు వీటిని సద్వినియోగం చేసుకొవాలని కోరారు.అలాగే పలాస మండలం లక్ష్మీపురం పంచాయతీ కు లక్ష రూపాయలు,వజ్రపుకొత్తూరు మండలం మురిపింటి వాని పేటకు లక్ష రూపాయలు, మందస మండలం నారాయణపురం పంచాయతీకు లక్ష రూపాయలు చొప్పున అందజేశారు.కార్యక్రమంలో తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వై వెంకన్న చౌదరి,ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు,తెదేపా నాయకులు లొడగల కామేశ్వరరావు,బడ్డ నాగరాజు,టంకాల రవిశంకర్ గుప్త,సప్ప నవీన్,మల్లిపెద్ది నరేంద్ర కుమార్ (చిన్ని), మన్మధరావు తో పాటు మందస వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 20 నుండి కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపుకు అవగాహన



పార్వతీపురం, జనవరి 13, మేజర్ న్యూస్ :కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు పై ఈ నెల 20 నుండి ఫిబ్రవరి 2 వరకు 14 రోజుల పాటు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శరీరం పై స్పర్శ లేని మచ్చలు, చర్మం పై రాగి రంగు మచ్చలు, లావుగా మారిన, నొప్పి తో కూడిన నరములు, కాళ్ళు లేద చేతులు కండరాలలో బలహీనత ఉన్న, చేతులు, పాదాలు నరములలో తిమ్మిర్లు తదితర లక్షణాలు ఉన్న వారు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంపై డ్వాక్రా, మెప్మ , అంగన్వాడీల ద్వారా ప్రచారం జరగాలని, ఈ అవగాహనా కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని జయప్రదం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఇంటిని ఏఎన్ఎం, వాలంటీర్స్ సందర్శించాలని అందుకు కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో కుష్టు వ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించి. కుష్ఠు వ్యాధి సోకిన ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలని తెలిపారు. 14 రోజుల పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. సర్వేలో కుష్ఠు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలని ఆదేశించారు. కుష్టు వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందించడం వల్ల ఆరు మాసాలలో పూర్తిగా నయం అవుతుందని ఆయన తెలిపారు. పాఠశాలల్లో పిల్లలకు వైద్య పరీక్షలు చేయాలని ఆదేశించారు. సంక్షేమ శాఖల వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయాలని ఆయన పేర్కొన్నారు.

# సిపిఎం రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు దహనం



సీతానగరం జనవరి 12.....మండలంలోని అప్పయ్య పేట గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి రాయిపల్లి రాము ఆధ్వర్యంలో, బుడ్డిపేట గ్రామ పార్టీ శాఖ, సీఐటీయూ మండల కార్యదర్శి గవర వెంకటరమణ ఆధ్వర్యంలో, చిన బోగిల గ్రామ శాఖ కార్యదర్శి చందనపల్లి కృష్ణ ఆధ్వర్యంలో భోగి మంటల్లో బిల్లులను వేసి సోమవారం ఉదయం నిరసన తెలియచేశారు ఈ నిరసనసందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు రెడ్డి వేణు మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కరెంట్ ఛార్జీలు పెంచారు అని మేము అధికారం లోకి వస్తే కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామని ఎన్నిక ఎన్నికల్లో వాగ్దానము చేసి హామీ ఇచ్చారు అని అన్నారు, అలాగే జగన్ ప్రభుత్వము పెడుతున్న అధాని స్మార్ట్ మీటర్లు ను పగల గొట్టండని లోకేష్, చంద్ర బాబు నాయుడు గారు పిలుపునిచ్చారు. తీరా అధికారం లోకి వచ్చిన తర్వాత జగన్ చేసిన పనినే కూటమి ప్రభుత్వం చేస్తుందనీ ఇది దుర్మార్గమని అన్నారు పవనకళ్యాణ్, బిజేపి తో కూడి అధాని స్మార్ట్ మీటర్లు ను ప్రజల నెత్తిన పెడుతున్నారని , ఒక్కొక్క మీటర్ ధర 36 వేల రూపాయలు వుంటుందని దీన్ని ప్రజలే తీర్చుకోవాలని , స్మార్ట్ మీటర్లు పెట్టిన తరువాత బిల్లులు అదనంగా వస్తాయి సెల్ ఫోన్ రీచార్జ్ చేసినట్లు ముందుగానే రీఛార్జిచేసుకోవాలని లేక పోతే ఏ రాత్రి కరెంట్ పోతుందో తెలియదని ఇంత దుర్మార్గ మైన విధానాన్ని కూటమి ప్రభుత్వం ప్రజల నెత్తిన పెడుతున్నారని అన్నారు దీన్ని ప్రజలంతా కలిసి ఎదుర్కోవాలని పోరాడాలని పిలుపునిచ్చారు, లేక పోతే రానున్న రోజుల్లో ప్రజల ఆదాయం లో సగం కరెంట్ ఛార్జీలు కే అయిపోతుందని ప్రజలు అప్పులు బారిన పడతారని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం కరెంట్ ఛార్జీలు తగ్గించక పోతే స్మార్ట్ మీటర్లు వెనక్కు తీసుకోక పోతే సిపిఎం పార్టీ ప్రజలతో కలిసి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు ఆర్ రాము సభ్యులు కే లక్ష్మణరావు, బి సింహాచలం పలగల శ్రీను, సొంగల శంకర్రావు, కస్తూరి పార్వతి ఎం అప్పమ్మ వాడడ అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీగోదాదేవి కళ్యాణ మహోత్సవం

**ప్రధాన అర్చకులు అప్పలాచా ర్యులు ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం**

**ఆలయ కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ .. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు**

గరుగుబిల్లి, జనవరి13, మేజర్ న్యూస్: మండల పరిధిలోని తోట పల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో సోమవారం భోగి సందర్భంగా శ్రీగోదాదేవి కళ్యాణ మహోత్సవము అత్యంత వైభవంగా జరిగింది. భోగి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవెంకటేశ్వరస్వామి మరి యు, పద్మావతి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నెలరోజులుపాటు ధనుర్మాసం ఉత్సవములు ఘనంగా నిర్వహించారు. అదేవిధముగా స్వామివారి తిరువీధి మహోత్సవం, విశేషహోమములు, తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం శ్రీగోదాదేవి కళ్యాణంను ఆలయ అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించా రు.కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదంను అందజేయడం జరిగిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు. గోదాదేవికళ్యాణం సంద ర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని చెప్పారు. ఈకార్యక్ర మంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, పెడారపు పోలి రాజు, తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

## స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి.. సిపిఎం డిమాండ్



పార్వతీపురం, జనవరి 13, మేజర్ న్యూస్ :పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఎం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సిపిఎం పార్వతిపురం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పార్వతీపురం స్థానిక పాత బస్టాండ్ వద్ద కార్మికులు, ఆటో, కళాసీ యూనియన్ మరియు ఉజ్జిడితల్లి వీధి, జగన్నాధపురం గాసివీధిలలో ఏర్పాటు చేసిన భోగిమంటల్లో విద్యుత్ బిల్లులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ, పట్టణ కమిటీ సభ్యులు బి.సూరిబాబు, పి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న వాటి విధానాలలో ఎటువంటి మార్పు లేదని విమర్శించారు. కార్పొరేట్లకు రాయితీలు కల్పించి ప్రజలపై విద్యుత్ భారాలు మోయడం



అమానుషమని మండిపడ్డారు. కావున ఇకనైనా పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని, ట్రూ ఆఫ్ చార్జీల విధానాన్ని ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్రావు, సింహాచలం, సంతోష్, అప్పలనాయుడు, నవీన్, చందు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగి పండుగ

## వేకువ జాము నుంచే పెద్ద ఎత్తున భోగి మంటలు..

## ఆవు పేడతో తయారు చేసిన భోగి పిడకలు వేసిన పిల్లలు

గరుగుబిల్లి, జనవరి13, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో భోగి పండుగను సోమ వారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగలో భాగముగా మొదటిరోజు భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచి ఆయా గ్రామాల్లో భోగిమంటలను వేశారు. భోగిమంట ల్లో ముందుగా ఆవు పేడతో తయారుచేసిన భోగిపిడకలను పిల్లలచే వేయించారు. మండల పరిధిలోని గరుగుబిల్లి, రావివలస, నాగూరు, తోటపల్లి, ఉల్లిభద్ర, పెదగుడబ, కొత్తపల్లి, ఉద్దవోలు, వల్లరిగుడబ, శివ్వాము, మరు పెంట, తదితర గ్రామాల్లో భోగి పండుగను ఘనంగా నిర్వహిం చారు. అదేవిధంగా మంగళవారం ఆయా గ్రామాల్లో సంక్రాంతి సంబ రాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.



# మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావుకి కృతజ్ఞతలు తెలియచేసిన వై సి పి నూతన కమిటీ

పార్వతీపురం, జనవరి 13, మేజర్ న్యూస్ :పార్వతిపురం మన్యం జిల్లా పార్టీ నూతన కమిటీ సభ్యులుగా ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, ముఖ్య కార్యవర్గ సభ్యులు బుడితి ముకుంద, బంకూరి శ్రీనివాసరావు అంతా కలిసి మాజీ ఎమ్మెల్యే జోగారావు ని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సత్కరించి ఆయనకు ఆయన ద్వారా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్రెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేయగా మండలం వైసిపి పార్టీ పెద్దలు, ప్రజా ప్రతినిదులు, నాయకులు అంతా కలిసి మాజీ ఎమ్మెల్యే జోగారావు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జోగారావు జిల్లా పార్టీ నూతన కార్యవర్గ సభ్యులందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ



పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ వైసిపి శ్రేణులు అందర్నీ సమన్వయం చేసుకుంటూ పార్టీని ప్రజల్లోకి మరింత చేరువ చేస్తూ పార్టీ భవిష్యత్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనేలా ఉండాలని అందరికీ పిలుపునిస్తూ, ఈ సంక్రాంతి పండగ అందరికీ శుభాలు కలిగేలా అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ ప్రతీ ఒక్కరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా నూతన కార్యవర్గ సభ్యులతో పాటు సీతానగరం మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, జడ్పీటీసీ మామిడి బాబ్జీ, వైస్ ఎంపీపీ బి సూర్యనారాయణ, సీనియర్ నాయకులు సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు మగ్రాపు ధనుంజయ్, యాల్ల వెంకటరమణ, బొన్నాడ తిరుపతిరావు, చింతాడ కృష్ణ, బొత్స ఉమామహేశ్వరరావు, ఎగిరెడ్డీ శ్రీనివాసరావు, శనాపతి తిరుపతి, భక్కు సూర్యనారాయణ, పోల బలరాం నాయుడు, గొంగాడ లక్షమన, ఉపద్రష్ణ సురేష్.

# పార్వతీపురం నియోజకవర్గ వైసిపి శ్రేణులకు, అభిమానులకు,సంక్రాంతి శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురం, జనవరి 13, మేజర్ న్యూస్ :శ్రేయోభిలాషులకు, ప్రజానీకానికి భోగి సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ఈ సంక్రాంతి నిలుస్తుంది అని, ఈ పండుగ అందరి కుటుంబాల్లో భోగ భాగ్యాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పార్వతీపురం నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న వైసిపి శ్రేణులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, ప్రజానీకానికి అందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియచేసారు పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సోమవారం నాడు భోగి సంక్రాంతి మరియు కనుమ పండుగలను పురస్కరించుకొని



నియోజకవర్గ వ్యాప్తంగా గల పలువురు ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు క్యాంపు కార్యాలయం వద్దకు విచ్చేసి మాజీ ఎమ్మెల్యే జోగారావు కి శుభాకాంక్షలు తెలియజేయగా వారందరికీ ఎమ్మెల్యే పేరుపేరునా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ కూడా సంక్రాంతి పండుగ భోగ భాగ్యాలను సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్వతిపురం పురపాలక సంఘం మరియు సీతానగరం మండలం పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థిని ఆత్మహత్య

## దర్యాప్తు చేస్తున్న ఎల్విన్ పేట పోలీసులు



జనవరి 13, గుమ్మ లక్ష్మీపురం (మేజర్ న్యూస్) :గుమ్మలక్ష్మీపురం మండలం జర్న గ్రామానికి చెందిన జీలకర్ర స్వాతి అనే గిరిజన బాలిక ఆదివారం రాత్రి (16) తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడింది. ఈ సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. మృతురాలు స్వాతి పై గతం లో బొబ్బిలిలో లైంగిక దాడి జరిగిందనీ సమాచారం. ఈ విషయమై స్వాతి కుటుంబ సభ్యులు పార్వతీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అయితే స్వాతి మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎల్విన్ పేట ఎస్ఐ బిడ్డిక శివప్రసాద్ సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. కూతురు ఆత్మహత్యకు పాల్పడడంతో తల్లిదండ్రులు, బంధువులు రోదిస్తున్నారు.

# ఎమ్మెల్యే విజయ్ చంద్ర దంపతులు జీవితకాల సభ్యత్వం

పార్వతీపురం, జనవరి 13, మేజర్ న్యూస్ :పార్వతీపురం నియోజకవర్గ



ఎమ్మెల్యే విజయ్ చంద్ర దంపతులు జీవితకాలం తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు ఒక్కొక్కరు లక్ష రూపాయలు చొప్పున సభ్యత రుసుం చెల్లించి శాశ్వత సభ్యులుగా తమ పేర్లు నమోదు చేసుకున్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్న తి కోసం పనిచేసే పార్టీ లో శాశ్వత సభ్యత్వం పొందడం గర్వంగా ఉందిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పేర్కొన్నారు. ప్రస్తుతం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు సభ్యత్వ నమోదు లక్ష్యానికి మించి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు తన కుటుంబం జీవితకాలం పార్టీ సభ్యత్వం తో ముందుకు సాగుతుందిని ఆయన అన్నారు.

# భజన బృందం సహకారంతో వీధి పేర్లు బోర్డులు ఏర్పాటు

**భజన బృందం సభ్యులను అభినందించిన గ్రామస్తులు**

**సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ ఎం సింహాచలం నాయుడు...**

**వీధులు వారీగా బోర్డులు ఏర్పాటు అభినందనీయం**




గరుగుబిల్లి ,జనవరి 13, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గిజబ నిర్వాసితుల కాలనీలో వీధుల పేర్లుకు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేసేందుకు గ్రామానికి చెందిన భజన బృందం సభ్యులు ముందుకు వచ్చారు. పార్వతీపురం కురుపాం ఆర్ అండ్ బి ప్రధాన రహదారి నుండి గ్రామ పరిధిలో మొత్తం తొమ్మిది వీధులు ఉన్నాయి. అయితే ప్రతి వీధి ముందు బోర్డును ఏర్పాటు చేయాలని భజన బృందం సభ్యులు నిర్ణయించుకున్నారు. దీంతో వీధులు పేర్లు వారీగా ఆదివా రం గ్రామపంచాయతీ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలం నాయుడుల ఆధ్వర్యంలో బోర్డులను ఏర్పాటు చేశారు. భజన బృందం సభ్యులు వీధుల పేర్లు బోర్డులు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని సర్పంచ్ భాగ్యలక్ష్మి ,ఎంపిటిసి సింహాచలంనాయుడులు పేర్కొ న్నారు. భజన బృందం సభ్యులు ఎప్పటికప్పుడు గ్రామంలో తమ వంతు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఎం రామ కృష్ణ ,ఎం సత్తిబాబు, మండల ఫకీరునాయుడు, జి సూర్యనారా యణ, మరడాన గౌరీశంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఆనందోత్సవాల మధ్య భోగి మంటలు ఏర్పాటు

### భోగి మంటల్లో పాల్గొన్న చిన్నారులు పెద్దలు ముసలి వాళ్లు

గుమ్మలక్ష్మీపురం, జనవరి 13, (మేజర్ న్యూస్).గుమ్మ లక్ష్మీపురం మండల%శీ%లో ప్రజలు భోగి పండుగ వేడుకలను ఆనందోత్సవాల నడుమ జరుపుకున్నారు. పిల్లలనుంచి పెద్దల వరకు అందరూ కలిసి భోగి మంటలు





వేశారు. ఈ పండుగ వేళ సకల సౌభాగ్యాలు కలగాలని వేడుకున్నారు. గుమ్మ లక్ష్మీపురం, ఎల్విన్ పేట, లక్కగూడ, కేదారిపురం తదితర గ్రామాల్లో భోగి వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు మండలానికి ఎక్కడెక్కడ నుండి స్థిరపడిన బంధువులు ప్రజలు ఉద్యోగులు స్వగ్రామాలకు చేరుకుని మూడో రోజులపాటు పండగ వేడుకలను ఘనంగా నిర్వహించుకుని దేవుని ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నారు.

### గొలుగొండ మండలం నాగపురం గ్రామంలో

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లులు భారీగా పెరగడంతో భోగిమంటల

# విద్యుత్ బిల్లులు కాలుస్తూ నిరసన



గొలుగొండ మేజర్ న్యూస్ :నాగపురం గ్రామంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కే కన్నబాబు ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలపై విద్యుత్ దారాలు పెంచడం దారుణమని అన్నారు లబ్ధికూర్చేందుకే ఈ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు మరియు స్మార్ట్ మీటర్లు పెట్టడం పేదలపై మరింత భారం అనే ఆవేదం వ్యక్తం చేశారు స్మార్ట్ మేటర్ అంటే ఫోన్ కి టీవీ కి ఎలా రీఛార్జ్ చేయాలో స్మార్ట్ మీటర్ కి అలా రీఛార్జ్ చేసే పద్ధతిని తీసుకొస్తున్నారని ఇది దుర్మార్గమైన వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

# పాండురంగ స్వామి ఆలయంలో వైభవంగా గోదాదేవి కల్యాణం



విశాఖపట్నం జనవరి 13మేజర్ న్యూస్ : ధనుర్మాస ఉత్సవాలు ముగిసిన సందర్భంగా పుష్య పౌర్ణమి భోగి పండుగ పర్వదినాన పాండురంగపురంలోని శ్రీ పాండురంగ స్వామి వారి దేవస్థానంలో శ్రీ గోదాదేవి శ్రీ రంగనాయక కళ్యాణాన్ని వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా అర్చకులు ఈ కళ్యాణాన్ని వినోదాత్మకంగా జరిపారు.భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. భోగి పండుగ నేపథ్యంలో భక్తులు ఈ కళ్యాణంకు హాజరై గోదాదేవి రంగనాయకకు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ అడపా దేవుళ్ళు పర్యవేక్షణలో ఈ కళ్యాణ వేడుకలు ఘనంగా జరిపారు కళ్యాణం అనంతరంభక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.



### శ్రీ కాశ్యప్ జూనియర్ డిగ్రీ కళాశాలలో

# సంక్రాంతి సంబరాలు

విశాఖపట్నం, మేజర్ న్యూస్ :నగరంలోని శ్రీ కాశ్యప్ జూనియర్ డిగ్రీ కళాశాలలో సోమవారం నాడు సంక్రాంతి సంబరాలు చాలా ఘుంనంగా




జరిగాయి. ఇందులో విద్యార్థినీ విద్యార్థులు చాలా ఉత్సహంగా, ఉల్లాసంగా పాల్గొని అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు ముగ్గులు మరియు పతంగుల పోటీల్లో పాల్గొని ఆటపాటలతో ఎంతో సరదాగా గడిపారు.సంక్రాంతి నేపథ్యంలో ప్రతి ఏటా పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో కళాశాలలో నిర్వహించిన సంబరాలు అంబరాన్ని అంటాయి. డూడూ బసవన్న, హరిదాసులు, భోగి మంటలు, ముగ్గులు, గొబ్బేమ్మలతో పండగ వాతావరణం నెలకొంది.విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి గీతాలాపనలు, నృత్యాలతో ఉల్లాసంగా గడిపారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తీర్చిదిద్దిన రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా విచ్చేసినటువంటి శ్రీ కాశ్యప్ జూనియర్ %డ% డిగ్రీ కళాశాల



కరస్పాండెంట్ టి. రవి శంకర్ వర్మ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల మన దేశ సంస్కృతి యొక్క విశిష్టత మరియు విలువలు పెరుగుతాయని ప్రతి ఒక్క విద్యార్థి ఇలాంటి కార్యక్రమాలను చెయ్యడం ఎంతో ఆనందదాయకమని ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ యస్. నారాయణ మూర్తి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. సత్యనారయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యల్. జ్యోత్సన రెడ్డి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ముగ్గులు మరియు పతంగుల పోటీలు మరియు సంప్రదాయ దుస్తుల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విధ్యార్థులుకు కరస్పాండెంట్ టి. రవి శంకర్ వర్మ బహుమతులు ప్రదానం చేసినారు.

### విశాఖ జిల్లా కబడ్డీ జట్టును అభినందించిన ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, మేజర్ న్యూస్ : ఈ నెల కర్నూల్ జిల్లాలో 3,4,5 తేదీలలో జరిగిన ఎం. రంగారావు మెమోరియల్ 50 వ అంతర్ జిల్లాల బాలబాలికల



కబడ్డీ పోటీలలో ఫైనల్స్ లో బాలికల విభాగం లో విశాఖ జట్టు కర్నూల్ జట్టు పై 10పాయింట్ల తేడాతో ప్రధమ స్థానం సాధించింది .అదే విధంగా బాలుర విభాగం లో ఫైనల్స్ లో విశాఖ జిల్లా జట్టు కర్నూల్ జట్టుమీద 12పాయింట్స్ తేడా తో ప్రధమ స్థానం సాధించి విశాఖ బాలబాలికల జట్టు ఛాంపియన్ షిప్ సాధించారు.ఈ సందర్భంగా క్రీడాకారులుకి శివాజిపాలెం విశాఖ సౌత్ ఎమ్మెల్యే ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్ తన స్వగ్రామం లో క్రీడాకారులుని అభినందనలు తెలియజేసారు. మరిన్ని విజయాలు సాధించాలని, తమవంతు సహాయ సహకారాలు ఎల్లపుడూ వుంటాయని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఊరుకుటి శ్రీనివాసరావు, ఎం ఉమా శంకర్ బాబు, వి బాబురావు, ఎం గణపతి రావు,న. ప్రకాష్, పి కోటేశ్వరరావు సెక్రటరీ,పి సత్యనారాయణ, శివ, సత్యనారాయణ, కృష్ణ,కోచ్ వసంత్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# ముక్కంటి తనయుని గ్రామోత్సవం

### గొలుగొండ మండలం పాకలపాడు

గొలుగొండ మేజర్ న్యూస్: గొలుగొండ మండలం పాకలపాడుఅయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో హరిహరసుతుడు జ్యోతి స్వరూపుడు అయ్యప్ప స్వామి వారి గ్రామోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది మాదిరిగా ఈ సంవత్సరం కూడా అయ్యప్ప స్వామి వారి గ్రామోత్సవాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. ముందుగా స్థానిక రామాలయం వద్ద స్వామి వారి విగ్రహానికి అష్టోత్తర పూజలు, అభిషేకములు, మంగళహారతులను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వాహనంపై అలంకరించిన మండపంలో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లడం జరిగింది. ఊరేగింపు కార్యక్రమంలో వీధివీధిన మహిళా భక్తులు స్వామివారికి నీటితో స్వాగతం పలికి అభిషేకాలు చేశారు. భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.



భక్తిశ్రద్ధలతో హారతులు పట్టారు. కార్యక్రమంలో స్థానిక కోలాట బృందం భక్తి గీతాలతో నృత్యాలు చేసి భక్తులను పరవశింపజేశారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగానే సోమవారం బోగి , సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గ్రామోత్సవాన్ని నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో స్వామివారి కార్యక్రమాలు అనేకం జరుగుతున్నాయని సంక్రాంతి పండుగ, శివరాత్రి, విష్ పండగ , కార్తీక మాసం ఇలా పలు సందర్భాల్లో స్వామివారికి పూజలు ఊరేగింపు కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు జరుగుతుంటాయని ప్రతి సంవత్సరం మాదిరిగానే భోగి పండుగ రోజు గ్రామోత్సవాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సంవత్సరం పొడుగునా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో విరాళాలు అందజేయండి- బొడ్డేడ ప్రసాద్

మునగపాక మేజర్ న్యూస్ జనవరి 13 మండల కేంద్రమైన మునగపాకలో శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి పాటిపల్లి గ్రామానికి చెందిన ఆడారి జోగు నాయుడు కుమారుడు ఆడారి వెంకట సత్యనారాయణ



2,00,000/, మునగపాక గ్రామానికి చెందిన కొమ్మూరి శ్రీనివాసరావు( ఏ బి సి హాస్పిటల్)-1,11,116/, దాడి అశోక్ కుమార్, దాడి అరుణ్ కుమార్( సుబ్బు)=55,555/, మల్ల జగ్గప్పారావు=50,000/, తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన డాక్టర్ భీమిశెట్టి భాస్కరరావు=50,000/, బీశెట్టి లక్ష్మణరావు,=50,000/ విరాళాలు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ చేతుల మీదుగా విరాళాలు అందజేశారు, ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములై తమ వంతు ధన, వస్తు, రూపేనా సహకారం అందించాలని అన్నారు.

# ఉమ్మలాడలో శ్రీ రంగనాథుని గోదాదేవిల కళ్యాణం

మునగ పాక మేజర్ న్యూస్ జనవరి 13 :మండలంలో ఉమ్మలాడ గ్రామంలో రంగనాథుని, గోదాదేవిల కళ్యాణం వేద పండితుల పర్యవేక్షణలో ఘనంగానిర్వహించారు, ఎంపిటిసి మొల్లేటి కృష్ణవేణి, నారాయణరావు దంపతులు,



మొల్లేటి సత్యనారాయణ అప్పల నరసమ్మ దంపతులు కూర్చొని గోదాదేవి కళ్యాణం జరిపించారు, గ్రామంలో రామాలయం స్థాపించి మొట్టమొదటిసారిగా శ్రీ రంగనాథుని గోదాదేవి కళ్యాణం జరిపించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు మొల్లేటి వరహా అచ్చం నాయుడు, దాడి డిఎల్ నాయుడు, రాపేటి జగ్గారావు, మొల్లేటి ఆనంద్, వార్డ్ మెంబర్ దాడి భాగ్య, మొల్లేటి లీల, మొల్లేటి శివాజీ, పొలమరశెట్టి తాత నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ భారాలు రద్దు చేయాలని

# భోగిమంటల్లో కరెంటు బిల్లుల దగ్ధం

విశాఖపట్నం, మేజర్ న్యూస్ : రాష్ట్ర తెలుగుదేశం జనసేన ఓటమి ప్రభుత్వం విద్యుత్తు ట్రూప్ చార్జీల పేరుతో ప్రజలపై వేసిన 16 వేల కోట్ల రూపాయల భారాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని సిఐటియు పూర్వ జిల్లా కార్యదర్శి ఏ అజ శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద గత 1386 రోజుల నుండి జరుగుతున్న స్టీల్ పరిరక్షణ ఉద్యమ దీక్షా శిబిరంలో సిఐటియు నాయకులు కార్యకర్తలు కూర్చొని దీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా అజయ్ శర్మ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం జనసేన కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెంచిన విద్యుత్ భారాలను రద్దు చేస్తామని, స్మార్ట్ మీటర్లు పెట్టబోమని పెద్ద ఎత్తున ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. జనవరి బిల్లులో వాడిన కరెంట్ బిల్ కంటే అదనంగా రెండింతలు భారం వేసిందన్నారు. గత ప్రభుత్వం వేసిన భారాలే తప్ప మేము పెంచలేదంటూ ఊదరగొడుతున్నారు. మోడీ తెచ్చిన 2020 విద్యుత్ సంస్కరణలు ఏపీ లో అమలు చేయడంలో




వైసీపీకి టీడీపీ ఏమాత్రం వ్యత్యాసం లేదన్నారు. గత ప్రభుత్వం అదానితో చేసుకున్న సౌర విద్యుత్, స్మార్ట్ మీటర్లు ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బాబు, పవన్ లు ప్రజలకు సంక్రాంతి బాగా చేసుకొండని, సుఖసంతోషాలతో ఉండాలని శు భాకాంక్షలు తెలిపారని, ధరలు భారీగా పెంచడం, ఉద్యోగాలకు జీతాలు రాకుండా,గత ప్రభుత్వ పథకాలు అమలు కాకపోతే ఎలా పండగ చేసుకోవాలో కూడా చెపితే మంచిదని అన్నారు. ఈ ఏడాది విద్యుత్ భారాలు అధికంగా పడతాయి కనుక ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. స్టీల్ ప్లాంట్ ని మోడీ నుండి రక్షించుకుందాం : సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పోరాటం పండగ దినాల్లో కూడా నిలిచిపోకుండా కొనసాగించిన కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. కోవిడ్ సమయంలో కూడా టెంట్ ఆపకుండా నడిచిందని గుర్తు చేశారు. కాబట్టి మోడీ, బాబు, పవన్ ఐన మోసగాళ్ళపై కూడా అదే స్ఫూర్తితో పోరాడాలి. ప్లాంట్ ని నిర్వీర్యం చేయడానికి కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం, విద్యుత్ యూనిట్ ధర 8 రూపాయలు కు పెంచడం, ఉన్న ఉద్యోగులను కుదించడం, గంగవరం నుండి రావలసిన రా మెటీరియల్ అందకుండా చేయడం వంటి కుట్రలను సైతం కార్మికవర్గం ఎదుర్కొని పోరాడుతుందని అన్నారు. ప్రభుత్వ విధానాలపై ఐక్యంగా ఎదుర్కొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పి మణి, ఎస్ జ్యోతిశ్వరరావు, ఒమ్మి అప్పారావు, వై రాజు, ఎన్ ప్రకాశ రావు, జి.వి. ఎన్ చలపతి, చంద్రమౌళి, వెంకటరావు, కుమారి, కుమార్ మంగళం తదితరులు పాల్గొన్నారు.